క్లుప్తంగా

చట్టాలపై అవగాహన ఉండాలి

అశ్వాపురం: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అశ్వాపురం సీఐ శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆదివారం జాతీయ మానవ హక్కుల, ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటక్షన్ కౌన్సిల్ సమావేశంలో సీఐ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమావేశంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి, జాతీయ మానవ హక్కుల, ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఫౌండర్ అవంతుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సుధాకర్ గాంధీ, రీజినల్ చైర్మన్ దుబాష్, జిల్లా ఇన్‌చార్జ్ వీర భద్రమ్మ, ఉపాధ్యక్షులు ఆనంద్, రామకృష్ణ, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్చక సంఘం ఎన్నిక

అన్నపురెడ్డిపల్లి: ధూప, దీప, నివేదన అర్చక సంఘ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రమేష్ శర్మ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలిసి వెంకటదుర్గ అంజనీ కుమార్ శర్మను, ప్రధాన కార్యదర్శిగా పురాణం కిరణ్ కుమార్ శర్మను, కోశాధికారిగా లక్ష్మీప్రసాద్‌శాస్త్రిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అర్చకుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి సురేష్ శర్మ, శివజానికిరామ శర్మ, సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

బూర్గంపాడు: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తగుజాగ్రత్తలు పాటించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత అన్నారు. మోరంపల్లిబంజర జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం పాల్వంచ విజయ కేర్ హాస్పటల్, చేయూత ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభసభలో ఆమె మాట్లాడారు. శిబిరంలో 200 మందికి గుండె సంబంధిత వైద్యపరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, ఉపసర్పంచ్ కైపు లక్ష్మీ నారాయణరెడ్డి, ఎస్సై సంతోష్, చేయూత ట్రస్ట్ ప్రతినిధులు, గ్రామపెద్దలు, మేడం లక్ష్మీ నారాయణరెడ్డి, కైపు రామచంద్రారెడ్డి, గాదె నర్సిరెడ్డి, మేడగం లక్ష్మీరెడ్డి, జె.మల్లారెడ్డి,కే నాగిరెడ్డి, పి.రాజేష్, మూల లక్ష్మీరెడ్డి, బి.వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

దమ్మపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990–1991 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న వారు.. ఒకరినొకరు చూసుకుని భావోద్వేగాలకు లోనయ్యారు. గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సమేళనానికి హాజరైన నాటి ఉపాధ్యాయులు వారి శిష్యుల ప్రగతిని చూసి ఆనందంతో మురిసిపోయారు. ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించి, సమ్మేళనం గుర్తుగా మెమెంటోలను అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

భద్రాచలంఅర్బన్: రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తూ ఫైల్‌పై సంతకం చేయడంతో.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఐ.అమృతరావు, కొండలరావు, శేఖర్, బి.శ్రీనివాస్, ఏ.వెంకటేశ్వరరావు, పి.దీప, నంది కొండ వెంకన్న, శ్రీను, రామకృష్ణ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. పలు పూజా, అభిషేక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించి సాయంత్రం తిరువీధి సేవ, ఉయ్యాల సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఆలయ అధ్యక్ష, కోశాధికారులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, ఇల్లందుల వెంకటేశ్వర్లు, సమితి గౌరవ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్, విజయ్‌కుమార్, నాగభూషణం, లక్ష్మణ్ కుమార్, రామారావు, నవీన్, బాబు పాల్గొన్నారు.

దృష్టి సారించాలి

ములకలపల్లి: వీఓఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేశ్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన దీక్షా శిబిరాన్ని ఆదివారం సందర్శించి.. సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సీఐటీయూ మండల కార్యదర్శి నిమ్మల మధు, వీఓఏల సంఘ జిల్లా అధ్యక్షురాలు దాసం కనకలక్ష్మి, ఇపంపల్లి విజయబాబు, షఫియా, దుర్గ, సత్యనారాయణ, సునీత పాల్గొన్నారు.

గోదావరిని తోడేస్తున్నారు..

- జోరుగా ఇసుక అక్రమ రవాణా
- పగలు, రాత్రి తేడా లేకుండా తోలకాలు
- పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



చింతిర్యాలలో ఆదివారం పట్టపగలు గోదావరి నుంచి ఇసుక తోడుతున్న దృశ్యం

అశ్వాపురం: ఇసుకాసురులు గోదావరిని తోడేస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు లేకుండా గోదావరి నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గిరిజన సొసైటీల ద్వారా ప్రత్యేక అనుమతులు పొందితేనే గోదావరి నుంచి ఇసుక తరలించాలనే నిబంధనలు ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలలో అనధికారికంగా ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నారు.

అశ్వాపురం మండలంలో అమ్మగారిపల్లి, అమెర్థ, చింతిర్యాల, ఆనందాపురం గ్రామాల్లో గోదావరి నుంచి ఆదివారం పట్టపగలు యథేచ్ఛగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా సాగించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గత కొంత కాలంగా మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలలో పగలు, రాత్రి గోదావరి నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగిస్తున్నారు. దీంతో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. వందల ట్రాక్టర్ల ఇసుక మండలంలోని గ్రామాలకు తరలిస్తున్నారు. కొందరు భారీగా నిల్వ చేసిన ఇసుకను రాత్రి సమయాల్లో లారీలలో ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాపై మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అక్రమార్కుల ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయి.

కందకాలతో సరి..

మండలంలో అమ్మగారిపల్లి, చింతిర్యాల, అమెర్థ గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణాపై మార్చి 13న గోదావరి నుంచి ఇసుకాసులు అని శీర్షికతో సాక్షిలో కథనం ప్రచురితమైంది. సాక్షి కథనంతో తహసీల్దార్ ఎంఏ.రాజు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఇసుక ర్యాంపు వద్ద జేసీబీతో కందకాలు తవ్వించారు. రెండు మూడు రోజులకే కందకాలు పూడ్చివేసి అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణా సాగించారు. దీనిపై విమర్శలు రావడంతో ఏప్రిల్ 2న తహసీల్దార్ ఆధ్వర్యంలో మరోసారి ఇసుక ర్యాంపుల వద్ద కందకాలు తవ్వించారు. అధికారులు కందకాలు తవ్వించడం ఇసుకాసురులు అవి పూడ్చివేసి ఇసుక అక్రమ రవాణా సాగించడం పరిపాటిగా మారింది. అధికారులు కందకాలైతే తవ్వుతున్నారు గాని ఇంతవరకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకోవడం గాని, జరిమానాలు, కేసులు విధించడం గాని చేయలేదు. పైగా అధికారులే మామూళ్ల పేరుతో ఒక్కో ట్రాకర్ నుంచి రూ.10 వేలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇసుక అక్రమ రవాణా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కనుసన్నల్లో జరుగుతోందన్న ఆరోపణలూ వ్యక్తమవుతున్నాయి.

గ్రామాల కంటి మీద కునుకు లేదు..

మండలంలో అమ్మగారిపల్లి, అమెర్థ, చింతిర్యాల, ఆనందాపురం గ్రామాల్లో రాత్రంతా ఇసుక ట్రాక్టర్లు వేగంతో ప్రయాణిస్తున్నాయి. వాటి శబ్దాలకు ఆయా గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు ఉండటం లేదు. రాత్రి 8 గంటలు దాటితే రోడ్ల మీదకు రావాలంటే ఇసుక ట్రాక్టర్ల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీనికితోడు గ్రామాల్లో ప్రధాన రహదారి, అంతర్గత రహదారులు ఆ ట్రాక్టర్ల మూలాన ధ్వంసమవుతున్నాయి. రహదారులు గుంతలమయమై అధ్వానంగా మారుతున్నాయి.

గొత్తికోయలకు అవగాహన సదస్సు



చైతన్య సదస్సులో మాట్లాడుతున్న ఓఎస్డీ సాయిమనోహర్

దుమ్ముగూడెం: మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ముల్కనాపల్లి గొత్తికోయల గ్రామంలో దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టు వ్యతిరేక కార్యక్రమాల, కార్యకలాపాలపై ప్రజా చైతన్య అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఏఎస్పీ పంకజ్, కొత్తగూడెం ఓఎస్డీ సాయి మనోహర్, సీఆర్పీఎఫ్ డీఎస్పీ రేవతి పాల్గొని మాట్లాడుతూ.. గొత్తికోయ, గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి ఆటంకంగా ఉన్నారని, ఆదివాసీల నుంచి అక్రమంగా సొమ్ములు వసూలు చేస్తున్నారని అన్నారు. అమాయక ఆదివాసీలను ఇన్‌ఫార్మర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గొత్తికోయ యువతకు క్రీడ సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం గొత్తికోయలతో కలిసి పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు తమ సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ దోమల రమేష్, ఎస్సైలు రవికుమార్, కేశవ్, పోలీస్ స్టేషన్, సీఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక వ్యక్తులకు దూరంగా ఉండాలి



ఆదివాసీలకు సోలార్ లైట్లు, దోమతెరలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ రాఘవేంద్రరావు

ఎనపాక: అసాంఘిక వ్యక్తులు, కార్యక్రమాలకు ఆదివాసీలు దూరంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు సూచించారు. ఆదివారం వలస ఆదివాసీ గ్రామమైన విప్పలగుంపులో రాబిన్ గుడ్ ఆర్మీ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వలస ఆదివాసీలకు సోలార్ లైట్లు, దోమతెరలు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐ రాజగోపాల్, ఎస్సై నాగుల్ మీరా, బోటిగుడెం సర్పంచ్ సుధాకర్, రాబిన్ గుడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

బూర్గంపాడు: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ జెడ్పీటీసీ, టీపీసీసీ సభ్యుడు బట్టా విజయ్‌గాంధీ డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను, ధాన్యం కల్లాలను ఆదివారం కాంగ్రెస్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, చిన్న బ్బాయి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మందా నాగరాజు, కైపు శ్రీనివాసరెడ్డి, తాటి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో భూ పండుగ

అశ్వారావుపేటరూరల్: గిరిజన గ్రామాల్లో భూ పండుగ సందడి నెలకొంది. గిరిజనులు ప్రతి ఏడాదీ వానాకాలం పంటల ప్రారంభానికి ముందు వాహనదారుల నుంచి చందాలు సేకరించడం ఆనవాయితీ. మండల పరిధిలోని బచ్చువారిగూడెం, తిరుమలకుంట, అనంతారం, గాండ్లగూడెం గ్రామాల శివారుల్లో ఆదివారం ప్రధాన రహదారులపై గిరిజన మహిళలు, యువతులంతా కలిసి వాహనాలను నిలిపి వారి వద్ద నుంచి భూ పండుగ కోసం చందాలను వసూలు చేశారు. ఇలా వసూలు చేసిన డబ్బులతో వారంతా కలిసి సంబురాలు చేస్తుంటారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై రేలరేల నృతాలతో ఆకట్టుకున్నాయి.

మేడే వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మణుగూరురూరల్: మేడే వేడుకలను జయప్రదం చేయాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో ప్రచార గోడపత్రికలను స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ నాయకులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షుడు మంగీలాల్, కాంట్రాక్ట్ కార్మికులు గురుమూర్తి, రవి, సంజీవరావు, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, వెంకట్రావు, నివాస్, భావ్‌సింగ్, యాదగిరి, శ్రీనివాస్, వెంకటనారాయణ, రజబ్ అలీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూపతిరావుకు సన్మానం

భద్రాచలంఅర్బన్: పర్యావరణ ప్రేమికుడు, లయన్ డాక్టర్ గోళ్ల భూపతిరావును పలు సంఘాలు ఆదివారం ఘనంగా సన్మానించాయి. గ్రీన్ భద్రాద్రి పేరిట గత పన్నెండు సంవత్సరాలలో భూపతిరావు చేసిన సేవలను గుర్తించిన వల్లూరి ఫౌండేషన్ వారు బంగారు నంది అవార్డును ప్రదానం చేసిన సందర్భంగా లయన్ పాకాల దుర్గా ప్రసాద్, లయన్ గేదల శివశంకర్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి భూపతిరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భూషణావు, మాళ్యశ్రీ, అల్లం నాగేశ్వర్ రావు, తిరుపతి వెంకటాచలం, దుర్గాచారీ, అడబాల వెంకటేశ్వరరావు, సతీష్, గాదె మాధవరెడ్డి, అజీమ్, బోనాల సూర్యనారాయణ, శ్రీకృష్ణ, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్: రాబోమే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే మైనార్టీల రిజర్వేషన్‌ను 12 శాతానికి పెంచేందుకు కృషి చేస్తామని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా మండల పట్టణ మైనార్టీ కమిటీల ఏర్పాటుకు సంబంధించిన సన్నాహక సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించేందుకు మైనార్టీలు పట్టిష్టమై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, ఉపాధ్యాడుయండి.కరీంపాషా, మహమ్మద్ ఆరిఫ్, బాబాజీ, బషీర్, మహబూబ్ ఆలీ, లతీఫ్, బాబా, మసూద్, అహ్మద్, మోసిస్, సర్వర్, ఇక్బాల్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అమెర్ధలో వైద్య శిబిరం

అశ్వాపురం: మండల పరిధిలోని అమెర్థ గ్రామ పంచాయతీలో జాబిల్లి తల్లి పిల్లల ఆస్పత్రి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ సుమన్‌ప్రవీణ్, సీనియర్ జనరల్ డాక్టర్ భరత్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ్ల సీతమ్మ, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రాజేశ్వరి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వసంతాల రాజేశ్వరిని నియమిస్తూ ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట ప్రసన్నలు నియామక పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

భక్తిశ్రద్ధలతో ఇలవేల్పు జాతర

దుమ్ముగూడెం: మండలంలోని మాంగ్వాయి బాడ్వ గ్రామంలో కల్లూరి వంశస్థుల ఇలవేల్పు జాతరను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శనివారం ప్రారంభమైన జాతరలో భాగంగా.. ఎదిర గుట్టల వరకు పాదయాత్రగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో కల్లూరి సతీష్, వెంకటేశ్వర్లు, నర్సింహరావు, జగపతి తదితరులు పాల్గొన్నారు.

ఓసీ–2 మేనేజర్‌కు సన్మానం

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ–2 గని నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌కుమార్‌ను ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వెలగపల్లి జాన్, నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజలింగు, టి.పెద నాగయ్య, టి.శ్రీను, ఆర్.కృష్ణచేతన్, కె.శివకుమార్, ఎం.సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుడికి..

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఓసీ–2 రిలే సి లో డంపర్ ఆపరేటర్‌గా పని చేసి పదవి విరమణ చేసిన ఎండి.జహంగీర్‌ను సహోద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, బంధుమిత్రులు ఆదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు బి.బాబ్జి, కృష్ణమూర్తి, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఏఐటీయూసీ నాయకుడు మేకల ఈశ్వర్, నాయకులు కోట శ్రీనివాస్, వీరభద్రయ్య, శివాజీ, వెంకటేశ్వరరెడ్డి, అశోక్, లక్ష్మీ నారాయణ, సీనియర్ ఆపరేటర్ నాసర్‌పాషా, కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు అర్జున్‌రావు, శ్రీనివాస్, జానకి ప్రసాద్, ప్రసాద్, సూపర్‌వైజర్లు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి ఆర్థిక సాయం

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన దేవంగి వెంకటరమణ కుమార్తె పై చదువులకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహకారంతో ఆదివారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వెంకటరమణకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు కమటం నరేష్, కొర్సా ముత్తయ్య, నాయకులు ముత్తినేని వాసు, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాగం మల్లయ్య పాల్గొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తజనం



గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ, ఏపీ సరిహద్దులోని దట్టమైన అటవీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్త జనం పోటెత్తిపోయారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో రావడంతో అమ్మవారి దర్శనానికి గంటకుపైగా సమయం పట్టింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు, మొక్కులు చెల్లించుకుని అక్కడే అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. తిరుగు ప్రయాణంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటకుపైనే ట్రాఫిక్ జామ్ అయింది. అటవీ, పోలీస్, ఆలయం కమిటీ బాషద్యులు కలిసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు

అశ్వాపురం: మండల పరిధిలోని జగ్గారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సున్నం రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగులకు రాయితీపై బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ పాస్‌లతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీతో ప్రయాణం చేయవచ్చని సర్పంచ్ సున్నం రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగుల బస్‌పాసుల ఇన్‌చార్జ్ చెరుకుపల్లి ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని గోల్డ్‌స్మిత్ కాలనీలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం ఆరాధన కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాలనీకి చెందిన చిన్న సూర్య నారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి చిత్రపటానికి పూలమాల వేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సంఘం నాయకులు తాటికొండ శంకరాచారి, నరసింహాచారి, రాఘవాచారి, మాధవాచారి, శ్రీనివాసాచారి, కొండలరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి పాడిగేదె మృతి

చండ్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన దారావత్ చందర్‌రావు అనే రైతుకు చెందిన పాడిగేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. రైతు చందర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన గేదె పంటచేల మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడింది. గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని, బాధితుడు చందర్‌రావుకు విద్యుత్‌శాఖ పరిహారం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విప్లవ భావాల్లో 'శ్రీశ్రీ'



శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలంఅర్బన్: విప్లవ భావాలలో శ్రీశ్రీ ఎప్పుడూ జీవించే ఉంటారని, సమాజం కోసం జీవించడమే ఆయనకు తామిచ్చే ఘన నివాళి అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. ప్రముఖ విప్లవ కవి, ప్రజాకవి శ్రీశ్రీ జయంతిని ప్రజానాట్య మండలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో బండారు రవికుమార్ మాట్లాడుతూ.. తెలుగు మాటలను సులభంగా అర్థం అయ్యే పద్ధతుల్లో కవిత్వాన్ని ప్రజలకు అందించిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గౌతమి, పట్టణ నాయకులు గడ్డం స్వామి, జి.అశోక్, కళాకారులు హస్మిత, అశ్విత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి

అశ్వారావుపేటరూరల్: మండల కేంద్రంలోని భద్రాచలం రోడ్‌లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళారులకు ధాన్యాన్ని విక్రయించి నష్ట పోవద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ చిటూరి ఫణీంద్ర, డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, సొసైటీ డైరెక్టర్ పార్థసారథి, బీఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, యూఎస్ ప్రకాశ్‌రావు, సీతఓ మానేపల్లి విజయబాబు, రైతులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దుమ్ముగూడెం: బహుజన్ సమాజ్ పార్టీ మే 7న హైదరాబాద్ సరూర్‌నగర్ (తెలంగాణ అమర వీరుల ప్రాంగణం)లో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి కోరారు. ఆదివారం మండలంలోని సీతానగరం గ్రామంలో ఆ పార్టీ నాయకులు సభకు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ, మండల కార్యదర్శి పొడుతూరి రవీంద్ర ప్రసాద్, నాయకులు ధనగం వంశీ, కనుకు సాగర్, శివాజీ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

దమ్మపేట: మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆర్లపెంట గ్రామ శివారులోని గండి ముత్యాలమ్మ తల్లి జాతరలో ఆదివారం పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

బూర్గంపాడు: దళితబంధు పథకంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎమ్మెస్పీ) ఆందోళన చేపట్టింది. బూర్గంపాడు ప్రధానకూడలిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కోఆర్డినేటర్లు అలవాల రాజా పెరియార్, దేవంగి రామచంద్ర మాట్లాడారు. నాయకులు రాజేష్, రవి, వినోద్, వేణు, సాంబ, సంతోష్, చంటి, రాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల వివరాలను వెంటనే బయట పెట్టాలని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజా పెరియార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం నిరసన చేపట్టి మాట్లాడారు. ముద్ద పిచ్చయ్య, కొప్పుల తిరుపతి, ప్రభాకర్, రామచందర్, శ్రీనివాస్, అశోక్, తరుణ్‌సాయి, శంకర్, లత, సమత పాల్గొన్నారు.

జేఈఈలో విద్యార్థుల ప్రతిభ



భద్రాచలంఅర్బన్: గురుకుల విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దేవదాసు

భద్రాచలంఅర్బన్: జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు ఆల్ ఇండియా స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు భద్రాచలం గిరిజన గురుకులం బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు తెలిపారు. భూక్య హేమలత ఆల్ ఇండియా కమ్యూనిటీ ర్యాంక్ 2,299, గంగావత్ శైషల్య 3,087, లకావత్ ధరణి 3,095, బానోత్ నవ్య 4,213, బానోత్ కావ్య 4,275, బాణావత్ అఖిల 4,311, బానోతు రీమ 4,979, సున్నం ఐశ్వర్య 6,167, జరా భవ్యశ్రీ 6,604, కొరసా లక్ష్మి 6,768 ఆల్ ఇండియా ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

మణుగూరుటౌన్: మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి భూక్యా భరత్ జేఈఈలో ప్రతిభ చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌డి.యూసఫ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు భరత్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.